


ఓం నమోభగవతే శ్రీరమణాయ

# రమణ భాస్కర



సంపుటి : 7 సంచిక : 10 పుష్పం : 25-27 05-02-2002

**RAMANA BHASKARA**
**TELUGU SPIRITUAL FORTNIGHT MAGAZINE**
PAGES : 16

**VOL : 7** **ISSUE : 10**

EDITOR
**P.S. RAMA RAJU**

EDITING
**P.H.V. SATYAVATHI**
(HYMA)

**SUBSCRIPTION**
Yearly : **Rs. 150/-**
Each Copy : **Rs. 8/-**

**ADDRESS**
**RAMANA BHASKARA**
SRI RAMANAKSHETRAM
**JINNURU - 534 265**
W.G.Dt., A.P.
**PUBLISHER**
P.S. RAMARAJU
LAKSHMI MODERN RICE MILL
**ULLAMPARRU - PALAKOL**
☎ 08814 - 24589, 24689

**PRINTER**
SHRIRAM GRAPHICS
BANK STREET - **PALAKOL**
☎ 08814 - 22438, 24278

05-02-2002


## మూలతలంపు ఉంటే అన్నీ ఉన్నాయి. అది లేకపోతే ఏదీ లేదు.

జాగ్రదవస్థలో, దేహం మనకు ప్రత్యక్షంగా గోచరిస్తోంది. అది స్థూలము, జడము, పాంచ భౌతికము, చివరకు దాని గమ్యము మరణము. జీవుడు (మూలతలంపు) వ్యక్తం అవడానికి అనగా సుఖదుఃఖములు అనుభవించుటకు దేహము స్థానము. దేహము జడము కావున 'నేను' అని అది అనదు. గాఢనిద్రలో 'దేహం-నేను' అనే తలంపు దాని మూలంలో అణిగిన కారణంగా దేహం ఉన్నా మనకు అది ఉన్నట్లు తెలియుటలేదు.

ఆత్మ (స్వరూపం) మహాచైతన్యం, అనంతం, దానికన్న భిన్నముగా రెండవ వస్తువులేదు. ఆత్మ తలంపు


**ఈ సంచికలో......** **సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహ భాషణములు**

31-12-2001 జిన్నూరు ........ 3
05-01-2002 ఏలూరు ........ 8
06-01-2002 వడ్డూరు ........ 13


కాదు. చైతన్యానికి, జడమైన శరీరానికి నడుమ జాగ్రదవస్థలో ఒకడు తలెత్తుతున్నాడు, అదే జీవుడు, అదే అహంకారం, అదే ప్రథమ తలంపు. గాఢనిద్రనుండి, మెళకువలోనికి రాగానే అనగా ప్రథమతలంపు పుట్టి దేహంతో తాదాత్మ్యం చెందిన తరువాతే, ప్రపంచము తెలుస్తోంది. గాఢనిద్రలో ప్రథమతలంపుదాని మూలంలో అణిగితే, ప్రపంచమూ అణుగుతోంది. గాఢనిద్రలో 'దేహం-నేను' అను తలంపు నుండి కూడా విడిపోతున్నాం, అందుచేతనే దేహం అక్కడే ఉన్నా అది మనకు తెలియడంలేదు. దేహంలో వక్షస్థలానికి కుడివైపునగల హృదయమే మూలతలంపు పుట్టుకస్థానం. అక్కడనుండే 'నేను' అను ప్రథమతలంపు పుట్టి ఊహకందని మహావేగంతో, శరీరంతో తాదాత్మ్యం చెందుతోంది. ఆ తాదాత్మ్యం వల్ల శరీరమే తానని భ్రాంతి చెంది సంసారంలో చిక్కుకొని పరిభ్రమిస్తోంది. ఈ మూలతలంపు గాఢనిద్రలో తిరిగి దాని మూలంలో లయమవుతోంది. ఈ విధంగా ఇది రాకపోకలు కలిగి యున్నది. ఈ విధంగా ఒక అవస్థలో తోచి, మరియొక అవస్థలో లేనిది నిజం కాదు. దానికి శాశ్వతత్త్వం లేదు. అన్ని కాలాలలోను, అన్ని అవస్థలలోను, శాశ్వతంగా ఉండేదే సత్యం. కావున రాకపోకలు కలిగిన 'మూల తలంపును' విచారణ చెయ్యాలి. నేను అను తలంపు పుట్టగానే దాని వెంటపడిపోక ఎదురునిలిచి సూక్ష్మబుద్ధితో, లోచూపుతో అది ఎక్కడనుండి పుడుతోందో పరిశీలించాలి. ఇలా అవిరళంగా పరిశీలించగా నేను దాని మూలంలో తన ఉనికిని కోల్పోతుంది. అప్పుడు బ్రహ్మమే 'నేను-నేను' అంటూ స్వరూపంగా భాసిస్తుంది. కాబట్టి 'మూల తలంపు' ఉంటే అన్నీ ఉన్నాయి, అది లేకపోతే ఏదీ లేదు. 'ఉన్నది తానే', 'ఉన్నది బ్రహ్మమే'.

**చావలి సూర్యనారాయణమూర్తి**
టీచరు, **అమలాపురం**

**ఓం నమో భగవతే శ్రీ రమణాయ**

# రమణభాస్కర

**(సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 31-12-01, జిన్నూరు)**

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

ఈరోజు భగవాన్ శ్రీరమణమహర్షి 122వ జయంతి. ఆయనకు 16వ సం॥లో మరణానుభవం కలిగింది. మరణంవచ్చి మీదపడింది, శరీరంశవంఅయ్యింది, శ్వాస ఆగిపోయింది. కాని ఈ శరీరంతో సంబంధంలేకుండా ఆయన ఉన్నట్లు ఆయనకు తెలుస్తోంది. ఈ శరీరాన్ని స్మశానానికి తీసుకొనివెళ్ళి కాల్చేస్తారు. శరీరం పోయినప్పుడు నేనుపోవాలికదా. కాని శరీరంపోయినా నేను ఉన్నాను, శరీరం లేకపోయినా నేనుఉంటాను, నేను ఎప్పుడూ ఉంటాను అనేటువంటి ఆత్మస్థితి, చైతన్యస్థితి ఆయనకు అనుభవంలోనికి వచ్చింది. మరణానుభవంద్వారా ఈ దేహమేనేనుఅనే భావనపోయింది. మరణానుభవం పొందినతరువాత సమాధిస్థితివరించివచ్చి ఆయనమీదపడుతోంది, కళ్ళు మూతలుపడుతున్నాయి. అన్నగారుఏమన్నారుఅంటే నీవు యోగిలాగకనబడుతున్నావు, నీబోటివాడికి ఇంటిదగ్గర పనిఏముంది? ఎక్కడికైనా పోరాదాఅన్నాడు. ఈమాటలుఅనేది అన్నగారుకాదు అది ఈశ్వరవాణి. అరుణాచలం తీసుకొనిపోవటానికి ఇది అంతా అరుణాచలేశ్వరుడు చేసేపని. ఆ మాటలకు ఆయనకు కోపంరాలేదు. ఎక్కడికిపోవాలిఅని ప్రశ్నవచ్చింది. అరుణాచలం, అరుణాచలం అని లోపలనుండి ప్రేరణవచ్చింది. అది పూర్వజన్మఅనుబంధం. 1896వ సం॥ సెప్టెంబరు 1వ తేదీన అరుణాచలం వచ్చాడు. గుడిలోనికివెళ్ళి ఓతండ్రీ నీ ఆజ్ఞననుసరించి వచ్చానుఅన్నాడు. అప్పటినుండి 54 సం॥లు అరుణాచలంలో ఆదేహంతిరుగాడింది. ఈ 54 సం॥లలో ఈ అరుణాచలం విడిచిపెట్టి ఎక్కడికైనా వెళ్ళాలిఅనే తలంపు ఆయనకు రాలేదు. గుడిలోనుండి బయటకువచ్చిన తరువాత తన దగ్గరఉన్న స్వీట్స్, డబ్బు చెరువులోపడేసారు. వాటిని ఎవరికైనా ఇవ్వవచ్చుకదాఅనే తలంపుకూడా ఆయనకురాలేదు. ఆయనదృష్టిలో అసలు ఇతరులేలేరు. అప్పటినుండి గుడిప్రాంగణంలో కొంతకాలం, గుడికికొంతదూరంలోఉన్న తోటలో కొంతకాలంఉండి తరువాత విరూపాక్షగుహకు చేరుకొన్నారు. 1912వ సం॥లో విరూపాక్షగుహలో మొట్టమొదటగా ఆయన పుట్టినరోజును కొద్దిమంది భక్తులు కలిసిచేసుకొన్నారు. ఈదేహం పుట్టినరోజు గొడవ ఎందుకు? కనీసం ఆరోజుఅయినా ఈ నేనుఅనేతలంపు ఎక్కడపుడుతోందో చూడండిఅని భగవాన్ చెప్పారు. తరువాత కొంతకాలం స్కందాశ్రమంలోఉన్నారు. తరువాత శ్రీరమణాశ్రమం ఏర్పడింది.

అరుణాచలేశ్వరుడే టీచింగ్‌కోసం భగవాన్‌ను అక్కడకు తీసుకొనివచ్చాడు. ఆయన





చెప్పిన టీచింగ్ ఏమిటిఅంటే జీవితంఅంతా తలంపులే. సంతోషంఒకతలంపు, దుఃఖంఒకతలంపు, మరణంకూడానిజంకాదు అదికూడాతలంపే, ఈ జన్మఒకతలంపు, రాబోయేజన్మఒకతలంపు. దేహంఒకతలంపు. నీవుదేహంనుండి విడిపోవటంకాదు, దేహమునేనుఅనేబుద్ధినుండి విడిపోవాలి అదేసాధన. మనం నేను, నేనుఅంటున్నాము. అది దేహంతో తాదాప్యం పొందుతోంది. అదే ప్రథమతలంపు, మూలతలంపు. అదినీలోపలే ఉదయించివస్తోంది. అది నీలోపల ఎక్కడ పుడుతోందో అన్వేషించు. మూలతలంపుమూలంలోనే భగవంతుడు ఉన్నాడు, చైతన్యంఉంది. నీవు విచారణచేసి మూలతలంపు మూలంలోనికి నెమ్మదిగా వెళుతూఉంటే దానికివచ్చే ఇతరతలంపులు తగ్గిపోతాయి. మూలతలంపుమూలంలోనికి వెళితే మూలతలంపునశిస్తుంది, నీకు ఆత్మానుభవం కలుగుతుంది. ఆత్మకుచావులేదు, పుట్టుకలేదు కాబట్టి నీవు చావుపుట్టుకలతో సంబంధంలేని సమానస్థితిని పొందుతావు. ఈశరీరం మనంకాదు. కాని ఆత్మానుభవం పొందటానికి ఈశరీరాన్ని ఉపయోగించుకోవాలి. నదిని దాటటానికి నావను ఎలా ఉపయోగించుకొంటామో అలాగే మృత్యువునుండి అమృతత్వంపొందటానికి ఈ శరీరాన్ని నావక్రింద ఉపయోగించుకోవాలి. శరీరాన్ని సాధనకు ఉపయోగించుకోవాలి, మనస్సును ఈశ్వరుడికిఇవ్వాలి. దేహధర్మంప్రకారం కుటుంబఋణం, సమాజఋణం, ఋషిఋణం తీర్చుకొంటూవెళ్ళాలి. దేహాన్ని ఆరోగ్యంగా ఉంచుకొంటే ఇవిఅన్నీ చేయగలము. మనస్సును మాత్రం ఈశ్వరునియందు నిలబెట్టి ఉంచాలి. ఈశ్వరుడిమీద తప్పించి మనస్సును ఎక్కడ ఉంచినా ఆశాభంగంతప్పదు, పునర్జన్మలుతప్పవు.

భగవంతుడు మనలోపలఉన్నాడు. ఆయన తప్పించి లోకంలోఏదోనిజంఉందిఅని నీవు అనుకొంటున్నావు. అందులోనుండి బయటకురా అదేసాధన. మన స్వభావం మారనప్పుడు, మనకు మారుమనస్సు రానప్పుడు భగవంతుడు మనలోపలేఉన్నా మనకు తెలియబడడు. జయాపజయములను, సుఖదుఃఖములను సమానంగా తీసుకోమని భగవంతుడు చెపుతున్నాడు. వాటిని సమానంగా తీసుకోలేకపోతే పునర్జన్మలుతప్పవు. సాధనచేయండి, విచారణచేయండిఅంటే మేము చాలా బిజీగాఉన్నాము అంటున్నారు. దీనికి భగవాన్ఏమిచెప్పారుఅంటే ఒకడుకళ్ళకు గంతలుకట్టుకొని వెళ్ళిపోతున్నాడట. వాడు ఎక్కడికి వెళుతున్నాడో వాడికే తెలియదు. ఎదురుగా వచ్చిన ఒకడు కళ్ళగంతలు విప్పుకొనివెళ్ళు అనిచెప్పాడట. కళ్ళగంతలు విప్పుకోవటానికి నాకు టైములేదుఅన్నాడట. మన పరిస్థితికూడా వాడిలాగేఉంది. ఎక్కడసత్యంఉందో వదిలేసి ఏవో కల్పించుకొని వాటిలో తిరుగుతూ మేము బిజీగా ఉన్నాము అంటున్నాము. జీవితంపాడుగునా సాధనచేస్తూ ఉండవలసిందేనాఅని

భగవాన్‌ను అడిగితే ఆయన ఏమిచెప్పారుఅంటే మీరుపెద్దకష్టపడిపోవద్దు. నిద్రపోయేముందు నిద్రపోవటానికి మనం ఎంతప్రయత్నంచేస్తామో అంత ప్రయత్నంచేయండిచాలు అన్నారు. మనకు నిద్రరాకపోతే చూడండి అనేక ప్రయత్నాలుచేస్తాము. తలక్రింద టెక్కావేసుకొంటాము, చాలకపోతే ఇంకోటెక్కావేసుకొంటాము, కాళ్ళక్రింద టెక్కావేసుకొంటాము, అటుఇటు తిరుగుతాము, గాలిసరిపోకపోతే ఫాను పెంచుకొంటాము, వేడిగాఉంటే ఎ.సి. వేసుకొంటాము. ఇంకా నిద్రరాకపోతే నిద్రబిళ్ళలు వేసుకొంటాము ఇలా అనేక ప్రయత్నాలుచేస్తాము. జ్ఞానం సంపాదించటానికి ఆమాత్రం ప్రయత్నంచేయండి సరిపోతుంది. జ్ఞానసముపార్జనకు మనం ఆమాత్రం ప్రయత్నంకూడా చేయటంలేదు. దైనందినజీవితంలో అహంకారమును ఉపయోగించకు. మాటలవిషయంలో, ఆహారంవిషయంలో, నిద్రవిషయంలో తగుమాత్రంగా ఉండాలిగాని అతిపనికిరాదు. నీవు చదివే శాస్త్రంవిషయంలో, చేసే స్నేహాలవిషయంలో బహుజాగ్రత్తగాఉండాలి. ధనం సంపాదించటంకంటే, విద్యసంపాదించటంకంటే సహృదయంసంపాదించటం చాలాకష్టం. పాండిత్యం సంపాదించటంకంటే నైతికనిష్టను సంపాదించటంకష్టం. జరిగేదిఅంతా ఈశ్వరసంకల్పంప్రకారం జరుగుతోంది. నేనుఅదిసాధించాను, ఇదిసాధించాను అని నీవు అనుకొంటున్నావు. అది తీసి ఒకప్రక్కనపెట్టు. అదే సాధన.

ఈసృష్టిలో ఎవడు బుద్ధిమంతుడుఅని అడిగితే ఎవడైతే కర్మలోఅకర్మనుచూస్తున్నాడో వాడు బుద్ధిమంతుడుఅని పరమాత్మచెప్పాడు. వాడు కర్మనుచేస్తూఉంటాడు నేనుచేస్తున్నానుఅనే తలంపు వాడికి ఉండదు వాడు ఈసృష్టిలో బుద్ధిమంతుడు. వాడు ఆత్మజ్ఞానానికి అర్హతసంపాదిస్తాడు. వాడిద్వారా పనిజరుగుతూఉంటుంది, ఇలాచెయ్యాలి అలాచెయ్యాలిఅనే సంకల్పం వాడికి ఉండదు. దేహంనేనుఅనిఅనదు. అదిజడం. లోపల ఉన్న చైతన్యంనేనుఅని అనదు. దానికి నేనుఅనేతలంపులేదు. మధ్యలో ఒకడువచ్చాడు. వాడు చైతన్యంతో తాదాప్యం పొందటం మానివేసి దేహంతో తాదాప్యం పొందుతున్నాడు. నీవు ఆత్మనుచింతిస్తూఉంటే నీకు ఆత్మబుద్ధి కలుగుతుంది. విషయాలను చింతిస్తూఉంటే విషయబుద్ధి కలుగుతుంది. విషయబుద్ధి నరకం, ఆత్మబుద్ధివైకుంఠం. దేహంనేనుఅని దేహంచెప్పటంలేదు. లోపలమనస్సుచెపుతోంది, వాడేజీవుడు. వాడినిలోపలకు గెంటితే నీవేదేవుడుఅవుతావు. మనస్సుకు పరిమితమైనవాడు జీవుడు, మనోమూలంలోనికి వెళ్ళినవాడు దేవుడుఅవుతాడు. మనోమూలంలోనికి వెళ్ళినవాడి దేహం దేవాలయంఅవుతుంది. ఈదేహంఉండగా నీవు మనోమూలంలోనికి వెళ్ళావుఅనుకో నీదేహం పూజార్హతసంపాదిస్తుంది. మనోమూలంలో చైతన్యంఉంది. అక్కడికివెళితే ఆచైతన్యం తాలుక సుఖం, శాంతి, ఆనందం





నీకువచ్చేస్తాయి. నీలోపల ఆత్మఉంది, చైతన్యంఉందిఅని నేను చెప్పిన ప్రయోజనంలేదు. నీవు అక్కడకువెళ్ళాలి, దానితాలుక అనుభవం నీవుపొందాలి అప్పడు ఆ సుఖం, శాంతి, ఆనందం నీకు తెలుస్తాయి.

ఆత్మకు భిన్నంగా ఈసృష్టిలో ఏమీలేదు. అంతాఆత్మే. నీవుఏదైతేకాదో అందులోనుండి విడుదలపొందాలిఅనుకొంటున్నావుఅనుకో దానిని స్మరించటంవలన అందులోనుండి విడుదలపొందలేవు. ఆత్మనిష్టవలన, దైవనిష్టవలన నీవుకానిదానిలోనుండి విడుదలపొందుతావు. ఏదైతేఉందో దానినిష్టలోఉండు అప్పడుకానిదానిలోనుండి విడుదలపొందుతావు. ఆత్మస్థితి సహజమైనది అందులోనుండి ఎందుకుబయటకువస్తున్నావు? ఏకారణంవలన సహజస్థితినుండి బయటకువస్తున్నావో ఆ కారణాలను కాల్చిబూడిదచెయ్యి. అధ్యాసవలన జీవుడుకి సంసారం ప్రారంభమయింది అనిచెపుతారు. అధ్యాసఅంటే ఒకవస్తువునుచూసి మరొకవస్తువుఅనుకోవటం. ఒకవస్తువు ఇంకోవస్తువుగా కనబడటంవలన సంసారం ప్రారంభమవుతుంది. తాడు పాముగాకనిపించిందిఅనుకో అక్కడనుండి భయం ప్రారంభమవుతుంది. తాడుతాడుగా కనబడితే ఏమీలేదు. అలాగేఉన్నది బ్రహ్మమే. బ్రహ్మమే నీకులోకంగా కనబడుతోంది. అక్కడనుండి సంసారం ప్రారంభమవుతోంది. దేహాన్ని ఆత్మఅనుకొంటున్నావు. దేహమేనిజంఅనుకొంటున్నావు. నిజంకానిదానిని నిజం అనుకొంటున్నావు అక్కడనుండి సంసారం ప్రారంభమయింది, రాగద్వేషములు ప్రారంభమయినాయి. చనిపోయినతరువాత ఏమౌతాముఅని అడుగుతూఉంటారు. నీకు అసలు చావులేదు. నీలోపలఉన్న చైతన్యమేనీవు. నీవుఎవరోనీకు తెలియకపోవటంవలన ఈప్రశ్నలువస్తున్నాయి. చావులేనివస్తువే నీవుఅన్నసంగతి నీకుఅర్థమయితే చనిపోయిన తరువాత ఏమౌతాముఅనే ప్రశ్న ఉదయించదు. ఇదిఅంతా Wrong thinking వలన వస్తోంది.

దీర్ఘకాలంనుండి వస్తున్న వాసనలను తొలగించుకోవటానికి దీర్ఘమైన అభ్యాసం ఉండాలిఅని ఒకచోట భగవాన్‌చెప్పారు. నీవు 10 సం॥ల నుండి ఏదోరోగంతో బాధపడుతున్నావుఅనుకో దానికి ఈరోజు ఏదో ఒకబిళ్ళవేసుకోవటంవలన అది తగ్గిపోదు. దానికి చాలాకాలం ట్రీట్‌మెంట్ అవసరం. అలాగే జన్మాంతరంనుండి ఒకవాసన వస్తోందిఅనుకో దానినుండి విడుదలపొందటానికి దీర్ఘకాలం సాధనచేయవలసిందే. దీర్ఘకాలంసాధనచేసినా ఫలితంవస్తుందిఅని చెప్పలేము. ఫలితం నీచేతిలోలేదు. నీవు దీర్ఘకాలం సాధనచేయాలి, కాలంకలిసిరావాలి, గురువుఅనుగ్రహంఉండాలి. Devine interference లేకుండా నీవు హృదయగుహలో ప్రవేశించలేవు. మనస్సును ఉపసంహరించు. అది ఎక్కడపుట్టివస్తోందో అక్కడవరకు దానిని ఉపసంహరించు. అంతేగాని కొంతదూరంవెళ్ళి

వెనుకకువచ్చి వేయవద్దు. దానికి పట్టుదల ఉండాలి. మనస్సు దానిమూలంలోనికి వెళ్ళేవరకు దానిని వెంటాడుతూవెళ్ళాలి. మనస్సు దానిమూలంలోనికి వెళితే అదినశిస్తుంది. అప్పుడు నీకు ఆత్మానుభవంకలుగుతుంది, ఆత్మశాంతి నీచేతికి అందుతుంది. అప్పుడు నీసుఖంకోసం, ఆనందంకోసం బయటవస్తువులమీద ఆధారపడవలసిన పనిలేదు. మీకు ఏదైనా అగౌరవం వచ్చిందిఅనుకోండి మీలోపల గౌరవానికి సంబంధించిన కాంక్ష లేకపోతే మీకు అగౌరవంవచ్చినా ఏమీఅనిపించదు. మీకు గౌరవానికి సంబంధించిన కాంక్ష ఉంటే అగౌరవం వచ్చేటప్పటికి భయంవస్తుంది. గౌరవాలకు, అగౌరవాలకు అతీతంగా ఉండుఅని భగవంతుడు చెప్పాడు. వీటిలో ఊగిసలాడుతూఉంటే నీకు పునర్జన్మవచ్చేస్తుంది. నీవు గీతను రోజూ అధ్యయనం చేస్తావుఅనుకో. సుఖంవచ్చినా, దుఃఖంవచ్చినా సమానంగా ఉండలేవుఅనుకో దానివలన ప్రయోజనంఏమిటి? రోజూ చదువుతావుఅనుకో దానిని ప్రాక్టీసు చేయవుఅనుకో దానివలన ప్రయోజనంఏముంది? నీకుఏదైనా అనుభవంఉంటే దానితాలుక ప్రభావం నీప్రవర్తనలో ఎక్కడోఒకచోటకనబడాలి. నీవు నిజమైనస్థితిలోఉంటే నీకు దుఃఖంఎందుకువస్తోంది. నీకు దుఃఖంవస్తోందిఅంటే నీవు నిజమైనస్థితిలోలేవు అని నీకు అర్థమవుతోందికదా. బాహ్యవిషయాలకు నీమనస్సు ఆకర్షింపబడుతూఉంటే అది లోపలకువెళ్ళదు. నీ హృదయంలోఉన్న వైభవం గురించి శ్రవణంచేయగాచేయగా, గురువుచెప్పిన దానిని మననం చేయగాచేయగా మనస్సు ఎప్పుడో అటుతిరుగుతుంది. ఉన్నవస్తువు ఉన్నట్లుగా నీకు అనుభవంలోనికి వచ్చేవరకు ఏదోసందేహం నిన్ను వెంటాడుతూనే ఉంటుంది. అబ్దుల్‌కలామ్ ఆయన పెద్ద సైన్‌టిస్టు. ఆయన చదువు పూర్తిఅయిన తరువాత ఉద్యోగంకోసం వెళ్ళినప్పుడు అందులో 11 మందిని తీసుకొన్నారట. ఈయన 12వ వాడి క్రింద ఉన్నారట. అంటే ఈయన ముందు వరకు తీసుకొన్నారు. అప్పుడు ఆయనకు చాలా దుఃఖంవచ్చింది. అక్కడ ఉన్న శివానంద ఆశ్రమానికి వెళ్ళారట. శివానంద్ ఆయననుచూసి నీవు ఇలాదుఃఖపడవద్దు, ఇదినీమంచికేవచ్చింది. నీవు బాగాచదువుకొన్నావుగాని నీకు జీవితానుభవంలేదు. నేను ఓడిపోయాను, నేను ఓడిపోయాను అనుకొంటున్నావు. ఆ ఓటమిని ఓడించు నీవు జీవితంలో అభివృద్ధిలోనికి వస్తావుఅని శివానంద్ చెప్పారట. నీ జీవితంలో అనేక ఓటమిలు రావచ్చు. ఓటమిని ఓడించు. ఈమంత్రం నాజీవితంలో అనేక విజయాలను సాధించిపెట్టిందిఅని కలామ్ చెప్పారు. అప్పటినుండి నేను ఎక్కడపనిచేసినా నైతికనిష్టను విడిచిపెట్టలేదుఅని కలామ్ చెప్పారు. దేశంలో 70% మంది పల్లెటూరులో జీవిస్తున్నారు. అందులో చాలామందికి సరిపడ తిండి, బట్టలేదు. వారి జీవనప్రమాణాన్ని పెంచటానికి సైన్స్‌ను ఉపయోగించాలి లేకపోతే ఈ సైన్స్ ఎందుకుఅని కలామ్ అన్నారు.

05-02-2002

2A

# రమణభాస్కర

## (సద్గురు శ్రీనాన్నగారి అనుగ్రహభాషణములు, ది. 5-1-2002, ఏలూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

శాస్త్రాలు ఏమిచెపుతున్నాయిఅంటే మనోనిగ్రహంముఖ్యంఅని చెపుతున్నాయి. మీకుఎంతధనంఉంది, ఎంతచదువుఉంది, ఎంతఅధికారంఉందిఅనేది ముఖ్యంకాదు, మనోనిగ్రహంముఖ్యం. మనకు మోక్షంకావాలంటే మనోనిగ్రహం, క్రమశిక్షణ అవసరం. కాలేజీలో చదువుకోవటంవలన మనకు మనోనిగ్రహం, క్రమశిక్షణరావు. భక్తివలన క్రమశిక్షణవస్తుంది. రోజూమీకు ఇష్టమైన దేవతాపురుషుని ఆరాధించటంవలన మనోనిగ్రహం, క్రమశిక్షణవస్తాయి. మనకు రూపుబుద్ధి, నామబుద్ధిఉంది. వీటిలోనుండి విడుదలపొందాలంటే ఒక దేవతాపురుషుడిని ఉపాసనచేయటం అవసరం. భగవంతుడు అంతటా ఉన్నాడుకదా మనం ప్రత్యేకంగా గుడికివెళ్ళి భగవంతుని ఆరాధించటంఎందుకు? గుడి అవసరంఏమిటిఅని ఒకభక్తుడు స్వామి చిన్మయానందను అడిగాడు. ఆయన ఏమిచెప్పారుఅంటే ఆవు శరీరంలో పాలు ఉండవచ్చు. అలాఅని ఆవుకొమ్ములు పట్టుకొని పిండితే పాలురావు, చెవులుపట్టుకొని పిండితే పాలురావు. పొదుగుదగ్గర ఉన్న సన్నకట్లను పట్టుకొని పిండితే పాలువస్తాయి. అదేవిధంగా దేవుడుఅంతటా ఉన్నప్పటికి దేవాలయానికివెళ్ళి అక్కడఉన్న భగవంతునియొక్క రూపాన్ని ఆరాధించటంవలన అంతటా ఉన్న భగవంతుడు మనకు వ్యక్తమవుతాడు. భగవంతుడు మనకు కర్మయోగంచెప్పాడు, జ్ఞానయోగంచెప్పాడు. మనం ఏయోగంలో ప్రయాణంచేసినా భక్తిఅవసరం. ఈశ్వరునిపట్ల భక్తిలేనప్పుడు మనకు జ్ఞానయోగంకుదరదు, కర్మయోగంకుదరదు. కర్మయోగంలో, జ్ఞానయోగంలో భక్తియోగం మిళితమైఉంది.

దైనందిన జీవితంలో మనం చేసేపనిని యోగంగాచేయాలి. భగవంతుడు మనకు కేటాయించిన పనిని త్రికరణశుద్ధిగా, హృదయపూర్వకంగా, ఫలాపేక్షలేకుండా చేస్తే మనకు పవిత్రత వస్తుంది. మన అందరిలోఉన్న లోపంఏమిటిఅంటే మనకు పనియందు గౌరవంలేదు. ఆఫీసులో ఒకరకంగా పనిచేస్తాము, ఇంటిదగ్గర ఒకరకంగాపనిచేస్తాము. ఇంటిదగ్గర మన సొంతపనిని ఎంతశ్రద్ధగాచేస్తామో, ఆఫీసులోపనినికూడా అంత శ్రద్ధగాచేస్తే మనం బాగుపడతాము, దేశంబాగుపడుతుంది. సమాజంకోసం, దేశంకోసం మనం కష్టపడిపనిచేయాలి. దేశభక్తివలనకూడా మనహృదయం విశాలమవుతుంది. గాంధీగారు స్వార్థంలేకుండా దేశానికి సేవచేసి ఆయన మహాత్ముడు అయ్యాడు. పబ్లిసిటీకోసం మనం పనిచేస్తే దానివలన ఏకాగ్రతరాదు, పవిత్రతరాదు. దేశంకోసం మనం ఎంతోకొంత పనిచెయ్యాలి, మనకు దేశభక్తికూడాఅవసరం. భగవంతుడు మనహృదయంలోనేఉన్నాడు.

**రమణ భాస్కర**

మన దేహానికివచ్చే రోగాలు, మనమనస్సులోవచ్చే వికారాలు వాడినిఅంటవు వాడుదేవుడు. నీదేహప్రారబ్దంలో ఏదిఉంటే అదేవస్తుంది. పరిస్థితులు తనకు అనుకూలంగాఉన్నా వ్యతిరేకంగాఉన్నా ఎవడైతే సమానబుద్ధి కలిగిఉన్నాడో, ఎవడైతే ప్రకృతిగుణాలనుదాటాడో వాడికిలోపలఉన్న భగవంతుడు వ్యక్తమవుతాడు. నీలోపలఉన్నప్రభువు ఎలా ఉన్నాడు అనుకొంటున్నావు? ఆయన నీదేహంగాలేడు, నీమనస్సుగాలేడు, నీబుద్ధిగాలేడు, నీభావవికారాలుగాలేడు. నీవు ఊహించినట్లుగా ఆయనలేడు. వీటికి అతీతంగాఉన్నాడు. ఆయనఅలాఉన్నాడు, ఇలాఉన్నాడు అనుకొనే నీమనస్సు అణిగినప్పుడు, నీమనస్సు నశించినప్పుడు ఆయన నీకు అనుభవంలోనికి వస్తాడు. మనస్సులో అనేకతలంపులు, కోరికలు, వికారాలు ఉన్నాయి. ప్రపంచాన్ని జయించినవాడు హీరోకాదు, మనస్సును జయించివాడు మాత్రమే హీరో మిగిలినవారు అందరూ జీరోలు. మనకు తమోగుణం, రజోగుణం, సత్వగుణం ఉన్నాయి. మాయ ఈగుణాలరూపంలోనే ఉంది. అహంకారం ఈగుణాలరూపంలోనే వ్యక్తమవుతోంది. నీ తెలివివలన నీప్రయత్నంవలన వీటిలోనుండి బయటకురాలేవు. ఎవడైతే నన్నే స్మరిస్తూ, నా దయకోసం ఏజీవుడు అయితే ప్రయత్నం చేస్తున్నాడో వాడికి మాయ దారిఇస్తుంది, వాడు నా స్వరూపాన్ని పొందుతాడు అని భగవంతుడు చెప్పాడు.

మనస్సును ఉపసంహరించు. మనస్సు విజృంభించకూడదు. జీవితంలో ఎటువంటి సంఘటనలువచ్చినా సమానంగాఉంటే మనస్సుకువెళ్ళే ఆహారం కట్అవుతుంది. అలా కాకుండా నీవు హెచ్చుతగ్గులకు గురిఅవుతూఉంటే నీమనస్సుకు ఆహారంఅందుతుంది. మనోమూలంలోనే భగవంతుడు ఉన్నాడు. అక్కడకువెళ్ళేవరకు మనస్సును ఉపసంహరించు. మనోమూలంలోనికివెళితే మనస్సు నశిస్తుంది, ఆత్మసాక్షాత్కారం అవుతుంది. మనోమూలం తెలిసినవాడు దేవుడు, మనోమూలం తెలియనివాడు జీవుడు. మనోమూలం తెలుసుకొన్నవాడి దేహం దేవాలయంఅవుతుంది. ఆహార నియమం అవసరం. ఆహారనియమం అవసరమని జీవితం పాడుగునా చదివితే సరిపోదు దానిని ప్రాక్టీసుచెయ్యాలి. దేహాన్ని హింసపెట్టకూడదు. దానికి పడనివస్తువులు తినకూడదు. సాధకులు మషాలాలు, నూనె సరకులు తినకూడదు. కొంతమంది ప్రతీచిన్నవిషయానికి దుఃఖపడుతూఉంటారు అంటే భగవంతుడుమీద విశ్వాసంలేదుఅని గుర్తు. భగవంతుడుఅనేవాడు ఒకడు ఉన్నాడుఅనే సజీవమైన విశ్వాసంఉంటే అసలు దుఃఖంరాదు, దేవుని సంకల్పమే నాసంకల్పంఅనిఅనుకొంటాడు. కాని మనం ఏమిఅంటాముఅంటే మనసంకల్పాన్ని ఆయన సంకల్పంచేసుకోమని భగవంతుని అడుగుతాము. మనగురించి మనకంటే భగవంతుడికి ఎక్కువతెలుసు. కాని మనగురించి మనకు ఎక్కువ తెలుసు అని మన అహంకారంచెపుతోంది అది ఎలాచెపితే అలా ఆడుతున్నాము. నాకు ఏదిమంచిదో నాకుతెలియదు, నాకు ఏదిమంచిదో నీకేతెలుసు





అందువలన నీఇష్టమే నాఇష్టంఅని భగవంతునిమీద శరణాగతిభావనకలిగితే దానివలన మనస్సు నశిస్తుంది. శరణాగతి వలన మనస్సు నశిస్తుంది, విచారణవలన మనస్సు నశిస్తుంది.

పవిత్రత, ఏకాగ్రత బజారులో కొనుక్కొనే వస్తువులుకాదు. భగవంతుని నిరంతరం స్మరించటంవలన ఏకాగ్రత, పవిత్రత వస్తాయి. మూలతలంపు మూలంలోనే సుఖంఉంది, శాంతిఉంది, నిజమైననేనుఉంది. ఈ సృష్టికి యజమాని నీమూలతలంపుమూలంలోనే ఉన్నాడు. అందుచేత మూలతలంపు మూలంలోనికి వెళితే నీవుపోతావుఅనుకోవద్దు, నీవు ఎవరోనీకు తెలియబడుతుంది. అదేజ్ఞానం, అదేశాంతి, అదేఉండటం. భగవంతుడుఅంటే ఉండటం. జ్ఞానంఅంటేఏమిటి అనుకొంటున్నావు? జాగ్రదవస్థలో సుషుప్తి అవస్థను సాధించాలి అదే జ్ఞానం. జాగ్రదవస్థలో నీకు ఎఱుక ఉంది, సుఖంలేదు. సుషుప్తిలోనీకు సుఖం ఉంది, ఎఱుకలేదు. జాగ్రదవస్థలో ఉన్నఎఱుక సుషుప్తిలోఉన్న సుఖం ఒకేసారి నీకు అనుభవంలోనికిరావాలి. అదే బ్రహ్మజ్ఞానం. మనకు ఏదైనా రోగంవచ్చి మరణంవస్తూఉన్నా ఏలూరు ఆసుపత్రివద్దు, నన్ను హైద్రాబాద్ తీసుకొనిపొండి అంటాము. కారణం మనకు చనిపోవాలిఅనిలేదు, ఉండాలనే ఉంది. ఆ ఉండటమే దేవుడు. ఆ ఉండటంఅనేది నీదేహంలో ఒకభాగంకాదు. నీలోపలఉన్న ఆత్మ నీదేహం మరణించినా, ఈలోకం నశించిపోయినా అది ఎప్పడూ ఉంటుంది. అదే నీస్వరూపం కాబట్టి నీకు ఎప్పడూ ఉండాలనిఉంది. మాకు దుఃఖంవద్దు, మాకుఅశాంతివద్దు అంటారు. దుఃఖంవస్తే నష్టంఏమిటి? మీస్వరూపంలో దుఃఖంలేదు, అశాంతిలేదు. మీస్వరూపంలో ఏవైతే లేవో అవివస్తూఉంటే ఇదివద్దు, ఇదివద్దు అని రిజక్టు చేస్తాము. నీవుకానిది ఏదివచ్చినా వాటిని రిజక్టు చేస్తావు. అందుచేత దేహాన్ని, మనస్సును, బుద్ధిని కండిషన్లోపెట్టుకో. మనం విజయవాడ వెళ్ళాలిఅంటే వెహికిల్ను కండిషన్తో ఉంచుకొంటాము ఎందుచేతనంటే అది విజయవాడ తీసుకొనిపోతుంది. అలాగే నీవు దేహాన్ని కండిషన్లో పెట్టుకొంటే నీలోపలఉన్న నిజం దగ్గరకువెళ్ళటానికి ఇది సహకరిస్తుంది. వారానికి ఒకసారి గుడికి వెళుతూఉండు. అధ్యయనం మానకు, శ్రవణంవిడిచిపెట్టకు. పాడుస్నేహాలుచేసి దుఃఖం తెచ్చుకోవద్దు. చేసే స్నేహాలవిషయంలో, చదివే పుస్తకాలవిషయంలో జాగ్రత్తగా ఉండు. ఉత్తములతో సహవాసంచెయ్యి. నీకు తెలిసిన మంచివిషయాలు ఉంటే ముందు నీవు బాగా అర్థంచేసుకొని, ఇతరులకు అర్థమయ్యేలాగ చెప్ప. నీకు పుణ్యబలంఉంటే నీవుచెప్పేది ఇతరులకు అర్థమవుతుంది, వారికి శాంతి కలుగుతుంది.

నీవు చేసేపని, నీవు మాట్లాడేమాట ఎలా ఉండాలంటే వాటివలన భగవంతుడు సంతోషించాలి. మన ఇష్టాలను, అయిష్టాలను ప్రక్కనపెట్టి భగవంతుని ప్రీతికోసం పనిచేయాలి. అప్పడు భగవంతుని అనుగ్రహానికి పాత్రులవుతాము. అప్పడు నీలో ప్రకృతిగుణాలు ఉంటే, బలహీనతలు ఉంటే వాటిని బయటకులాగి కాల్చి బూడిదచేసి నిన్ను పరిశుద్ధుడ్ని చేసి ఆయనలో

ఐక్యంచేసుకొంటాడు. గుర్తింపులు కోరవద్దు. నేను బాగాపనిచేస్తున్నాను మాబాస్ గుర్తించటంలేదుఅని కొంతమంది అంటారు. ఆ బాస్‌కూడా జీవుడేకదా. బాస్‌కోసం పనిచేస్తే నీకు ఈశ్వరానుగ్రహంరాదు. బాస్ ఆఫీస్‌లోఉన్నా, లేకపోయినా ఒకేలాగ పనిచెయ్యి. పనేదేవుడిగా భావించి, పనిని యోగంగాచెయ్యి. ప్రమోషన్ వచ్చినప్పడు ఎంత సంతోషంగాఉంటావో మామూలుగా పనిచేస్తున్నప్పడుకూడా అంతసంతోషంగాఉండి పనిచెయ్యి. కొంతమంది కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తూఉంటారు. కాలేజీలో సరిగా పాఠాలు చెప్పటం మానివేసి నాకు ఇన్‌కమ్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం రాలేదని బెంగపెట్టుకొంటారు. భగవంతుడు నీదేహప్రారబ్దమునుబట్టి లెక్చరర్ ఉద్యోగం ఇచ్చాడు. దానికి న్యాయంచెయ్యి నీకు మోక్షం కలుగుతుంది. అంతేగాని నీవు స్వధర్మంను విడిచిపెట్టి ఎవడో చేసేపని గురించి, పరధర్మంగురించి ఆలోచిస్తూఉంటే నీకు శాంతికలుగదు, మోక్షంకలుగదు; అజ్ఞానంలోనుండి విడుదలపొందలేవు. ఉన్నవాడు ఒక్కడే. మనం ఏదిచేసినా ఆయన అనుగ్రహంపొందటానికే చేయాలి. ఆయనే అంతటా ఉన్నాడు, నీహృదయంలోఉన్నాడు, అనేకరూపాలలోఉన్నాడు. శివుడులేకుండా జీవుడులేడు. ఈ రూపాలను, నామాలను, గుణాలను మైనస్‌చేసిచూస్తే ఉన్నది ఈశ్వరుడే. ఆ ఎత్తుకు మనం ఎదగాలి. అంతటా వ్యాపించిన వస్తువే నీలోపల ఉంది, నీలోపల ఉన్నదే అంతటా ఉంది అనే అనుభవం నీకువస్తే, సత్యానుభవం నీకు కలిగితే, ఆబ్రహ్మాకారవృత్తివస్తే కదా ఈ అహంకారవృత్తి నశించేది. బ్రహ్మాకారవృత్తి నీకు వచ్చినప్పడు, ఆవైభవం నీకు వచ్చినప్పడు దేవుడు ఉన్నాడా, లేడా అనే సమస్యనీకురాదు. బ్రహ్మాకార వృత్తి నీకు అనుభవంలోనికి వచ్చేవరకు ఈ జన్మలోనేకాదు, రాబోయే జన్మలోకూడా ఏదోకొరత, ఏదో వెలితి, ఏదోదుఃఖం నిన్ను వెంటాడుతూఉంటుంది. వారికి ఎంత ఆస్థిఉంది, ఎంతగౌరవంఉంది అనే దానినిబట్టి విలువకట్టవద్దు, వారులోపల ఎలా ఉన్నారు నిర్మలంగాఉన్నారా, నిరహంకారముగాఉన్నారా, నిరాడంబరముగాఉన్నారా అనేదానినిబట్టి విలువకట్టండి. నీవు ఏసుఖాన్ని, ఎటువంటి శాంతిని పొందినతరువాత లోకంలో ఏదుఃఖంవచ్చినా నీబుద్ధిని చలింపచేయలేదో అటువంటి సుఖానికి నీకళ్ళుతెరువు అని పరమాత్మ చెపుతున్నాడు. వారుఅలాఅన్నారు, వీరుఇలాఅన్నారు అనేమాటలోనికి వెళ్ళవద్దు. వారు అంటూ ఒకరు ఉన్నారా? ఉన్నది ఈశ్వరుడే. ఆయనకంటే వేరుగా ఏదైనా కనిపిస్తూఉంటే, మాటలు వినిపిస్తూఉంటే అందులోనుండి విడుదలపొందటానికి ప్రయత్నంచెయ్యి. ఈసృష్టిలో భగవంతుడు తప్పించి నీకు ఏది కనిపించినా దానిని తీసి ఒకప్రక్కనపెట్టు. అదేసాధన.

శాస్త్రాన్ని బట్టీపట్టటంకాదు, అందులోఉన్న విషయాన్ని గ్రహించాలి, దానిని ప్రాక్టీసుచెయ్యాలి. అప్పడు మనస్సు అణుగుతుంది. అణిగినమనస్సుకు అంతఃకరణశుద్ధి కలుగుతుంది. ఎప్పడైతే అంతఃకరణం శుద్ధిఅయ్యిందో వాడికి ఆత్మజ్ఞానం కలుగుతుంది.

05-02-2002

బట్టీపట్టటంకాదు అర్ధంచేసుకోవటం ముఖ్యం. విషయంనీకు అర్ధమయితే దానిని ఆచరించాలి అనే బుద్ధి నీకు కలుగుతుంది. నీతెలివితేటలవలన ముక్తిరాదు, భక్తివలన ముక్తి కలుగుతుంది అని బాబాచెప్పారు. మనకు నేనుఅనేతలంపువచ్చాక దేహంవచ్చింది, దేహంవచ్చాక లోకంవచ్చింది, లోకంవచ్చాక దేవుడువచ్చాడు. ఇప్పడు మనం ఇంతదూరం బయటకు వచ్చేస్తాము. మరల ప్రయత్నంచేసి అంతలోపలకువెళ్ళాలి. ధ్యానంచేయటానికి మనం కళ్ళుమూసుకొని కూర్చొంటాముకాని ఇంద్రియాలను వదిలేస్తాము. మనకు చాలాఇంద్రియాలు ఉన్నాయి. ఒకోఇంద్రియానికి ఒకో ఆకర్షణ ఉంటుంది. ఆ ఇంద్రియానికి ఆవిషయం జ్ఞాపకంవస్తుంది, మనస్సు దానికూడా వెళ్ళిపోతుంది. నేనుధ్యానంచేస్తున్నానుఅని మీరుఅంతా అనుకొంటారు. మీరుఅనుకొంటే సరిపోతుందా? ఇలా ఎవర్ని మోసంచేస్తాము? మనం బాగా ధ్యానంచేస్తున్నట్లు భగవంతుడు అనుకోవాలికదా. ఆయనకదా మనకు మోక్షం ఇచ్చేది. ఆయనను మనం మోసంచేయలేము. తలంపువచ్చాక మనలో ఏమిఉందో మనకు తెలుస్తుంది కాని మనకు తలంపు రాకముందే మనలో ఏమిఉందో ఆయనకుతెలుసు.

మనస్సు విజృంభించకుండా చూసుకోండి. మనస్సును నిర్మలంగా ఉంచుకోండి. అష్టోత్రాలు, సహస్రనామాలు చదివితే మంచిదే. దేవుని స్తోత్రం చేయటంమంచిదే. కాని నదికి వరదవచ్చినప్పడు నీరు ఎంతవేగంగావస్తుందో దేవుని అనుగ్రహంమీకు అంతవేగంగా రావాలంటే ఒక ఉపాయంఉంది. మీఇంట్లోగాని, సమాజంలోగాని మీకుఉద్రేకంకలిగించే విషయాలు వచ్చినా ఉద్రేకంలేకుండా ఉండగలిగితే, కోపకారణం ఉన్నప్పటికి నీవుకోపంలేకుండా, భావవికారములులేకుండా శాంతిగా ఉండగలిగితే అప్పడు ఈశ్వరుడు ఆయన అనుగ్రహంతో నిన్ను ముంచుతాడు. గాంధీగారు మహాత్ముడు అయ్యాడు కారణం ఆయన సొంతపనిని చేసుకొన్నట్లే దేశానికి సంబంధించిన పనిని కూడాచేసాడు. అలాచేయటంవలన ఒకప్రక్క దేశానికి ఎంతోకొంత సహకారంచేసినట్లు అయ్యింది, అదేటైములో శ్రీరాముని అనుగ్రహానికి పాత్రుడుఅయ్యాడు. అందుచేత మీరు ఇతరుల ఇంటిదగ్గర పనిచేసినా, దేశంకోసంచేసినా మీసొంతపని ఎలాచేసుకొంటున్నారో అలాగే చేయండి దేశం బాగుపడుతుంది, ఈశ్వరానుగ్రహానికి వారసులవుతారు. మీకు చిరాకువచ్చే కారణంఉన్నా, అశాంతిని తీసుకొనివచ్చేకారణంఉన్నా మీరుశాంతిగాఉండగలిగితే పరమాత్మ అనుగ్రహానికి పాత్రులవుతారు. ఇది జ్ఞాపకం ఉంచుకోండి. భగవంతుడిని స్తోత్రం చేయటం మంచిదే దానితోపాటు ఇదికూడాఉండాలి. ఇదంతా వాసుదేవమయమే. ఆయనకు భిన్నంగా ఆయనకు వేరుగా కించెత్తుకూడాలేదు అనే అనుభవం ఎవరికైతే వచ్చిందో అది వాడికి కడసారి జన్మఅన్నాడు భగవంతుడు.

**రమణ భాస్కర**

# రమణభాస్కర

## (సద్గురు శ్రీనాన్నగారి అనుగ్రహభాషణములు, ది. 6-1-02, వడ్డూరు)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

మీది ఏకులంఅనిగాని, మీది ఏమతంఅనిగాని బాబాగారు ఎవరిని అడగలేదు. ఆయనకులంగాని, మతంగాని ఎవరికి చెప్పలేదు. ఆయనకులమతాలకు అతీతుడు. కొంతమందితో నీకు రాముని అనుగ్రహంవలన పనిఅవుతుందని, కొంతమందితో నీకు అల్లాఅనుగ్రహంవలన పనిఅవుతుందని చెప్పేవారు. బాబాకు అనేక సిద్దులు ఉండేవి, ఆయన మహిమాన్వితుడు. ఈశ్వరుని పాదాలను ఆశ్రయించండి మీకు శుభంకలుగుతుందిఅని బాబా చెప్పేవారు. భగవంతుడిని ఆశ్రయించినవారికి దుర్గతిలేదు, సద్గతి కలుగుతుంది అని చెప్పేవారు. బాబా అతినిరాడంబరుడు, ప్రజలను పరిమితంలేకుండా ప్రేమించేవారు, 24 గం॥లు భక్తులకు అందుబాటులోఉండేవారు. మనం కల్పించుకొన్నవి వదిలేస్తే మనకు జ్ఞానం కలుగుతుంది అని చెప్పేవారు. మరణంఅంటే జీవుడు ఒకశరీరాన్ని వదిలి మరోశరీరాన్ని పట్టుకోవటమే. ప్రాణంతో మనస్సు కలిసిఉన్నప్పడు జీవుడుఅంటారు. వాడే శరీరాన్ని మారుస్తాడు. మన శరీరాన్నిచూసి మనం చాలాపొంగిపోతున్నాము కాని చనిపోయినకోడికి, చనిపోయినగొర్రెకుఉన్న విలువ చనిపోయిన శరీరానికి లేదుఅని శంకరానంద చెప్పేవారు. చనిపోయిన కోడిని డబ్బుపెట్టి కొనుక్కొని కూర వండుకొంటారుకాని చనిపోయిన శరీరాన్ని 5 నిమిషాలు ఇంట్లో ఉండనివ్వరు.

భగవంతునికి అనేకనామాలు ఉన్నాయి. ఏ నామం స్ఫురించినా నీకు బ్రహ్మమే గుర్తుకురావాలి. ఉన్నదిఒక్కటే. రామఅంటే నీకు బ్రహ్మమేగుర్తుకురావాలి, కృష్ణఅంటేనీకు బ్రహ్మమేగుర్తుకురావాలి అప్పడు నీ మనస్సు రైట్ డైరెక్షన్‌లో ప్రయాణిస్తున్నట్లు గుర్తు. అయితే ఈ నామరూపాలు ఎందుకుఅంటే మనకు ఒకరూపం, నామం ఉందికాబట్టి దానిలోనుండి విడుదలపొందటానికి ఈ నామరూపాలు సహకరిస్తాయి. ఎవరైతే ఏపనిచేసినా, ఏదిమాట్లాడినా, ఏదిచదివినా, ఏదిచేసినా బ్రహ్మబుద్ధితో, బ్రహ్మార్పణంగా చేస్తున్నారో వారికి బ్రహ్మానుభవం కలుగుతుంది. అయితే ఆబ్రహ్మం ఎలాఉంటుంది? మన మనస్సు మనకుతెలుసు, మనశరీరంమనకుతెలుసు, మనబుద్ధిమనకుతెలుసు. మన శరీరంలాగ, మనస్సులాగ, బుద్ధిలాగ అదిఉండదు. వారుఎలాగఉన్నారో అలాగఉంటారు. మీరు అనుకొన్నట్లు వారు ఉండరు. వారుఎలాఉన్నారో వారు నీకు అనుభవంలోనికివస్తేగాని నీకు తెలియదు. నీవు ఊహించుకొన్నట్లు వారులేరు, నీఊహకు వారుఅందరు. ఈ ఊహలుఅన్నీ మనస్సులోఉన్నాయి. మనస్సుకు పరిమితులు ఉన్నాయి. బ్రహ్మంకు పరిమితులులేవు. పరిమితులుఉన్నవస్తువు పరిమితులులేనిదానిని ఎలా పట్టుకోగలదు. గంగానదిలో స్నానంచేస్తే దోషాలుపోతాయి. కాని గురువుపాదాలను ఆశ్రయించటంవలన మనస్సులోఉన్న దోషాలుపోవటమేకాదు, నీకుబ్రహ్మజ్ఞానం కలుగుతుందిఅని చెప్పారు. మనలను రూపబుద్ధి, నామబుద్ధి బంధిస్తోంది. ఏజీవుడయితే రూపబుద్ధినుండి, నామబుద్ధినుండి విడుదలపొందాడో వాడు బ్రహ్మంలో ఐక్యమవుతాడు, అదేయోగం. మన సాధనఏమిటిఅంటే రూపబుద్ధిని, నామబుద్ధిని తగ్గించుకోవాలి. మనరూపబుద్ధి, నామబుద్ధి ఎప్పుడు తగ్గుతుంది అంటే భగవంతుని రూపాన్ని ఆరాధించటంవలన, ఆయననామాన్ని స్మరించటంవలన మన రూపబుద్ధి, నామబుద్ధినుండి విడుదలపొందుతాము. నీ మనస్సును ఆత్మయందు నిలబెట్టి, ఇతర చింతలు కొంచెముకూడా లేకుండా చూసుకొని ఆత్మనేచింతిస్తూఉంటే నీ మనస్సు ఆత్మాకారంచెందుతుందిఅని భగవంతుడు చెప్పాడు.

మీలోపలఉన్నవాసనలు మీకుతెలియవు. మీలోపలఉన్నవాసన తలంపురూపంలోనికి వస్తేగాని అదిమీకుతెలియదు. నీలోపలఉన్న వాసనలను తలంపు రూపంలోనికి తీసుకొనివచ్చి, అవి ఉన్నట్లు నీకు తెలియజేసి అప్పడు వాటిని నీచేతకక్కిస్తాడు. అది గురువుచేసేపని. మీదగ్గరకురాకపోతేనే బాగుండేది. మీవద్దకు వచ్చిన దగ్గరనుండి మాకు దుఃఖమే అన్నాడు ఒక భక్తుడు. నా దగ్గరకు వచ్చావు కాబట్టే నీలోఉన్నలోపాలు, వాసనలు నీకు తెలుస్తున్నాయి లేకపోతే వారందరిలాగే జంటిల్‌మెన్‌లాగే ఉండేవాడవు. నాకుదూరంగాఉండి జంటిల్‌మాన్‌గాఉంటే అనేక జన్మలుకొట్టుకొనిపోతావు. నాదగ్గరకువచ్చావుకాబట్టి నీలోఉన్నలోపం నీకు తెలుస్తోంది. నీలోపలఉన్న రోగం నీకు తెలియక బాగానేఉన్నానుఅని అనుకొంటున్నావు. నీలోపలఉన్న రోగం నీకుతెలిస్తే అప్పడు దానిని తొలగించుకోవటానికి ప్రయత్నంచేస్తావు. భగవాన్ సందర్భాన్నిబట్టి జపంచేసుకోండి, ధ్యానంచేసుకోండిఅని చెపుతారుకాని చివరకు జ్ఞానందగ్గరకువచ్చేస్తారు. అది జ్ఞానావతారం. జ్ఞానంలేకపోతే మీకుమోక్షంలేదు. పూజచేసుకోండి, జపంచేసుకోండి, సత్కర్మచేయండిఅని చెపుతూ మరల నేను దగ్గరకువచ్చేస్తారు. ఆనేనుఎవరోనీకు తెలియకపోతే బ్రహ్మజ్ఞానంకలిగే అవకాశంలేదు. జ్ఞానంవస్తే నీకుసుఖం, ఆనందంతెలుస్తాయి. లోకంలోఏదీలేదు, అంతా డస్ట్. ఆత్మనువిడిచిపెట్టి

ఎక్కడో ఏదోఉందనిఅనుకొంటున్నావు. ఎక్కడాసారంలేదు, అంతా నిస్సారమేఅని జ్ఞానంద్వారా మాత్రమే నీకు తెలియబడుతుంది. ఒకసారి భగవాన్ కొంతమంది భక్తులు కలిసి శిఖరానికి వెళ్ళారు. వంటకు సంబంధించిన వస్తువులుఅన్నీ పట్టుకొనివెళ్ళారు, అగ్గిపెట్టె మర్చిపోయారు. అప్పడు భగవాన్అన్నారు అన్నీఉన్నాయి నిప్పలేదు. నిప్పలేకపోతే వంటఅవ్వదు. అలాగే ఎన్నిఉన్నప్పటికి జ్ఞానంలేకపోతే మోక్షంలేదు. జ్ఞానంఅంటే కాలేజీలో చదువుకొనిపొందే జ్ఞానంకాదు. అది మిధ్యాజ్ఞానం. మనస్సుతో గ్రహించేజ్ఞానం. మనస్సు నశించినప్పడు నీకు ఆత్మజ్ఞానంకలుగుతుంది. జపం, ధ్యానం చేసుకొంటున్నాముఅంటే చేసుకోమని అంటారుకాని జ్ఞానందగ్గరకువచ్చేస్తారు. జపంలోద్వైతంఉంది, ధ్యానంలోద్వైతంఉంది. ద్వయీభావరహితమైన స్థితినిపొందాలి. అదే పరబ్రహ్మం. ద్వైతబుద్ధిలోనుండి కోపంవస్తుంది, రాగంవస్తుంది, దు:ఖంవస్తుంది, అన్నీవస్తాయి. ఆగెడపదాటితే ఏమీలేదు. అక్కడకురావాలి. జ్ఞానంరాకుండా నీవు అక్కడకు రాలేవు.

సత్వగుణం ప్రాక్టీసుచేయాలిఅనుకొంటాము కాని ఇప్పడు నేను చెప్పేమాటలలో మీదేహాభిమానానికి గాయంతగిలిందిఅనుకోండి వెంటనే సత్వగుణంపోతుంది, రజోగుణం వచ్చేస్తుంది, తమోగుణంవచ్చేస్తుంది. సత్వగుణం ప్రాక్టీసుచేయండిఅని చెప్పటంనాకుతేలిక, వినటం మీకుతేలిక. మీ ఫీలింగ్స్ హర్ట్అయినప్పడు మీరు సత్వగుణంలోఉండగలరా, లేదా అనేది అప్పడు తెలుస్తుంది. మనం ఈభూమిమీదకువచ్చిన పనిని పూర్తిగా మర్చిపోయాము, ఆపనిని సత్వగుణం జ్ఞాపకంచేస్తుంది. మనకు తమోగుణం, రజోగుణం పూర్వజన్మలనుండి వస్తున్నాయి. సత్వగుణాన్ని ఇప్పడు ప్రాక్టీసుచేస్తున్నాము. సత్వగుణం సహజంఅవ్వాలి. ఇప్పడు మనకు తమోగుణం, రజోగుణం ఎంతసహజంగాఉన్నాయో సత్వగుణం అంతసహజం అవ్వాలి. ఇలా కొన్ని జన్మలు ప్రాక్టీసు చేయగాచేయగా అది సహజంఅవ్వవచ్చు. అలాగని ప్రాక్టీసుచేయటంమానకూడదు. మనకు సత్వగుణం వచ్చినప్పడు ఎంతసంతోషంగాఉంటామో, సత్వగుణంకోసం ప్రయత్నంచేసేటప్పడుకూడా అంతసంతోషంగాఉంటే ఈ జన్మలోనే మనకు సహజంగా సత్వగుణంవచ్చేస్తుంది. మాకు ఆకష్టంవచ్చింది, మాకు ఈకష్టంవచ్చిందిఅని కొంతమంది అంటారు. ఏమీరాకపోతే ఈ శరీరం భూమిమీదకు ఎందుకువచ్చింది? ఈభూమిమీద కొన్ని అనుభవాలు పొందటానికే శరీరంవచ్చింది. ఆ అనుభవాలు పొందింపచేయటంద్వారా ఈశ్వరుడు మిమ్మల్ని వివేకవంతులనుచేస్తాడు. చెరుకుగెడ, గెడలాగేఉంటే రసంరాదు. దానిని మిషన్లోపెట్టి పిప్పచేస్తేనే రసంవస్తుంది. అలాగే మీదేహం అనేక కష్ట, నష్టాలకు గురిఅయితేగాని దానిలోనుండి అమృతత్వంరాదుఅని బాబాచెప్పారు. జ్ఞానిద్వారా పనిజరుగుతూఉంటుంది. ఇదిచేయాలిఅని ఆయన అనుకోడు. ఆతలంపే అక్కడఉండదు. సంకల్పంతో నీవు ఏపనిచేసినా అది నీపీకపట్టుకొంటుంది, ఆ అనుభవం నీకువచ్చేవరకు నీవు ఏజన్మలోఉన్నా నిన్ను తరుముకొంటూవస్తుంది. నిజమైననేనుకు తలంపులులేవు. నీవుఏదైతే నేను, నేను అంటున్నావో దానికి తలంపులు ఉన్నాయి. నేను, నేను అనేది ఒకతలంపు. దానిమూలంలోతలంపులులేవు, సంకల్పాలులేవు, కోరికలులేవు. అక్కడికివెళ్ళిపోతావుఅనుకో నీద్వారా పనిజరుగుతూఉంటుంది, సంకల్పంఏమీఉండదు ఎందుచేతనంటే అక్కడ సంకల్పాలులేవు. మూలతలంపుమూలంలోనికివెళితే ద్వైతాన్ని దాటేస్తావు. ద్వైతానికి అతీతమైన, అంతటా వ్యాపించిఉన్న, తలంపులు భావాలులేనటువంటి పరబ్రహ్మంను పొందుతావు. దానికోసం సత్వగుణాన్ని ప్రాక్టీసుచెయ్యాలి.

జపంఎంతకాలంచేయాలిఅంటే నీవు గాలి ఎంతసహజంగా తీసుకొంటున్నావో అంతసహజంగా నీలోపలజపం జరుగుతూఉండాలి. తెపాళా ఎంతసేపుతోమాలిఅంటే దానికి పట్టిన మసిపోయేవరకు తోమాలి అలాగే జపం సహజంఅయ్యేవరకు అదిచేస్తూనేఉండాలి. జపంఏమిచేస్తుందిఅంటే నీవు ఏదైతేకాదో దానిలోనుండి నిన్ను విడుదలచేస్తుంది, అసత్యానికి దూరంచేసి లోపలఉన్న సద్వస్తువుపట్ల అనురక్తిని కలుగజేయటమేకాకుండా, సద్వస్తువును అనుభవంలోనికి తీసుకొనివస్తుంది. మినిస్టర్గారు వచ్చినప్పడు పోలీసులు ట్రాఫిక్ను క్లియర్చేసినట్లు, జపంఏమిచేస్తుందిఅంటే అక్కరలేనితలంపులను, కోరికలను, వాసనలనుఅన్నింటిని తప్పకోండి, తప్పకోండి జీవుడువచ్చేస్తున్నాడు దారికి అడ్డంరావద్దుఅని వాటిని గెంటివేసి లైన్క్లియర్చేసుకొంటూ జీవుడిని హృదయగుహలోఉన్న పరమాత్మదగ్గరకు తీసుకొనిపోతుంది. జపంగురించి ఎంతఅందంగా చెపుతున్నారోచూడండి. జ్ఞానిఏదిచెప్పినా అందమే. మనస్సును బలవంతంగా అణిచిఉంచవద్దు, బలవంతంగా నొక్కివేయకండి. మీమనస్సులోఉన్న బలహీనతలను తెలుసుకొని వాటిలోనుండి విడుదల పొందటానికి ప్రయత్నంచేయండి. అప్పడు సహజంగానే మీరు హృదయగుహలో ప్రవేశిస్తారు. అందుకే జపంచేయండి. అయితే మీరుచేసే నామంపట్ల మీకుగౌరవంఉండాలి, ప్రీతిఉండాలి, భక్తిఉండాలి. ఆనామం స్మరించేటప్పడు అంటే రామ, కృష్ణ అనేటప్పటికి మీకు బ్రహ్మమే గుర్తుకురావాలి.

# సద్గురు శ్రీనాన్నగారి అనుగ్రహ భాషణములు

| | | |
|---|---|---|
| 07-02-02 | గురు | చిలకలపూడి (మచిలీపట్నం) రంగనాధస్వామి గుడి |
| 08-02-02 | టు 15-02-02 | అరుణాచలం కేంపు |
| 17-02-02 | ఆది | పోడూరు టి.టి.డి.కళ్యాణమండపం |
| 19-02-02 | మంగ | గణపవరం, సాయిబాబా గుడి వద్ద |
| 23-02-02 | శని | చించినాడ, గీతామందిరం వద్ద |
| 24-02-02 | ఆది | జిన్నూరు, నూతన రామాలయం వద్ద |

## నరసాపురం మహిళామండలి సభ



ది. 31-01-2002 నరసాపురంలోని మహిళామండలి ప్రాంగణంలోని భగవాన్ ధ్యాన మందిరం వార్షికోత్సవ సభలో రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడుగారు మాట్లాడుతూ మానవత్వం, దైవారాధనలను ప్రతి మనిషి అలవర్చుకోవాలని అన్నారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ మంచిని, ప్రేమను, ధ్యానాన్ని బోధించే జిన్నూరు సద్గురు శ్రీ నాన్నగారు వంటి ఆధ్యాత్మికవాదులను ఆదర్శంగా తీసుకుని దైవారాధన వైపు సాగాలన్నారు. ప్రశాంతతను మించిన సంపద ఉండదన్నారు. సభకు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానికిరామ్ అధ్యక్షత వహించారు. జిన్నూరు సద్గురు శ్రీ నాన్నగారు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి సుబ్బారాయుడుగారు ఎనలేనిసేవ చేసి అభివృద్ధి చేస్తున్నారు అని అన్నారు.



**సద్గురు శ్రీ నాన్నగారు** కర్నాటక రాష్ట్రంలో హోస్పేట ప్రాంతంలో **పంపాసరోవరం** (శ్రీరాముడు సుగ్రీవులు కలుసుకున్న ప్రదేశం) సందర్శించిన సందర్భంలో తీసిన ఛాయాచిత్రములు

## రమణ భాస్కర పాఠకులకు మనవి

సద్గురు శ్రీ నాన్నగారి ప్రవచనాలను ది. 23-9-2001 (సద్గురు శ్రీ నాన్నగారి జన్మదినోత్సవం) నుండి సంవత్సర చందా రూ॥ 150/- లుగా నిర్ణయించడమైనది. మీరు చెల్లించిన సంవత్సర చందాకు ది. 23-9-2002 వరకు క్రమం తప్పకుండా ముద్రించిన పత్రికలు అందుతాయి. గమనించగలరు. మీరు యం.ఓ / డి.డి. / నగదు రూపంగా పంపించవలసిన చిరునామా :

**శ్రీ పి. శ్రీరామరాజు** ("రమణ భాస్కర" కొరకు)
శ్రీ రమణ క్షేత్రం, **జిన్నూరు - 534 265,** ప॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్